# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం 16, డిసెంబర్ 2025


## అడెల్లి మహాపోచమ్మ దర్శించుకున్న కలెక్టర్

**సారంగాపూర్, డిసెంబర్15, ప్రభాతవార్త:**

మండలంలోని అడెల్లి మహా పోచమ్మ దేవాలయానికి కలెక్టర్ అభిలాష్ అభినవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ పూజారి, ఆలయ అధికారి భూమయ్య, చైర్మన్ భోజగౌడ్ స్వాగతం పలికారు. అనంతరం తన కూతురు పుట్టిన రోజును పురస్కరించు కొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యే కమైనటువంటి పూజలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ భోజగౌడ్, ఈవో భూమయ్య కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు, అమ్మవారి జ్ఞాపిక అందించినారు. వీరి వెంట ఎమ్మార్వో సంధ్యారాణి ఎంపీడీవో లక్ష్మీ శ్రీకాంత్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## త్వరలో రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**✦ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి**

**మంచిర్యాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గంలో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసి ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సోమవారం మంచిర్యాల పట్టణం సుచిత్ర ఇన్ హాల్‌లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపారని అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అదే గ్రామాల్లో బీజేపీ పార్టీ సర్పంచ్‌లను, వార్డు సభ్యులను గెలిపించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలను మిగతా 2లో..



## వందశాతం పోలింగ్ నమోదు లక్ష్యం

**★ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

మూడవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో వందశాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా మూడవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బోథ్, సోనాల, బజార్హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్, తలమడుగు మండలాల్లోని గ్రామాల్లో వందశాతం పోలింగ్ సాధించేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఓటర్ స్లిప్‌లతో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఓటర్ స్లిప్‌ల పంపిణీ వందశాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు.



వార్డు వారీగా ఎలక్టోరల్ జాబితాను బిఎల్ఓల వద్ద ఉంచాలని, సహాయక కేంద్రాల ద్వారా ఓటర్లకు పోలింగ్ కేంద్రం, వార్డు, సీరియల్ నంబర్ వివరాలు అందించాలని తెలిపారు. వయోవృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్లు, అవసరమైన ఆటో సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామపంచాయితీలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సామాగ్రిని రిటర్నింగ్, ప్రెసిడింగ్ అధికారులు పూర్తిగా పరిశీలించుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని, పోలింగ్ నమోదు వివరాలను నిర్ణీత సమయంలో టిపోల్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ గూగుల్ మీట్‌లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఓ రమేష్, ఆర్డీఓ స్రవంతి, డిఎల్పీవో ఫణిందర్, మాస్టర్ ట్రైనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జోనల్, సెక్టర్, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో దారుణ హత్య

**✷ మద్యం మత్తులో వేధింపులు**

**✷ భార్య చేతిలో భర్త హతం**

**మందమర్రి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్‌లో మద్యం మత్తులో భార్యను వేధిస్తుండగా వేధింపులు తాళలేక భర్తను భార్య హతమార్చింది. ఘటన వివరాలు.. రాజీవ్ నగర్‌కు చెందిన దుడం లక్ష్మి తన అన్నయ్య మాటెటి చంద్రయ్య (50) మృతి చెందినట్లు మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, చంద్రయ్య తరచుగా మద్యం సేవించి తన భార్య మాటెటి లక్ష్మి, కుమార్తెపై శారీరకంగా దాడులు చేస్తూ వేధింపులకు గురిచేసేవాడని పేర్కొన్నారు. ఈ వేధింపులను భరించలేక నిందితురాలైన భార్య మాటెటి లక్ష్మి, స్టీల్ రాడ్‌తో చంద్రయ్య తలపై పలుమార్లు బలంగా కొట్టింది. ఈ దాడిలో తీవ్ర రక్తస్రావం జరిగి మిగతా 2లో..



### అధికారులు, సిబ్బంది సకాలంలో

## పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలి

**★ మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్**

**జైపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చెన్నూర్ నియోజకవర్గంలో జరగనున్న 3వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. సోమవారం మిగతా 2లో..





## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**లక్షెట్టిపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మండలం లక్ష్మీపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సందీప్ డ్రగ్స్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వల్ల జీవితాలు, భవిష్యత్తు నాశనం అవుతాయని హెచ్చరించారు. డ్రగ్స్ వాడుతున్న వారి సమాచారాన్ని 14446, 1908కు అందించాలని సూచించారు. మరింత అవగాహన కోసం వీడియోలను కూడా ప్రదర్శించారు.

# అధికారులు, సిబ్బంది సకాలంలో
# పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల

జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 3వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

నేడు అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 3వ విడతలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, మందమర్రి మండలాలలో బుధవారం గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 17న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకంగా ఓటింగ్ జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

(మొదటిపేజీ తరువాయి)

మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కొయ్యల ఎమాజీ, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, రమేష్ జైన్, బియ్యాల సతీష్ రావు, అశ్విన్, రమణ రావు, గుండా ప్రభాకర్, అమిరిశెట్టి రాజ్ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మందమర్రిలో దారుణ హత్య

(మొదటిపేజీ తరువాయి)

చంద్రయ్య సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుని చెల్లెలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. సమాచారం అందుకున్న మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహానికి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పంచనామా నిర్వహించారు. ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి వెల్లడించారు.

## మూడో విడత పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 17న సెలవు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17వ తేదీన జరగనున్న 3వ విడత పోలింగ్ లో భాగంగా ఆయా ప్రాంతాలలో సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించడం జరిగిందని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం, కార్యాలయం నుండి త్వరగా వెళ్లడం, తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ప్రకటించిన ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటించబడిందని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, వ్యాపార, పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పైన పేర్కొన్న రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తెలిపారు.

## ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- బోథ్ సీఐ డి గురుస్వామి**

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పద్ధతిని పాటించాలని మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో జరిగే ప్రతి ఒక్క గ్రామంలో పోలీసులు సూచించిన నియమాలను పాటించాలని బోథ్ సీఐ డి గురుస్వామి ఒక ప్రకటనలో సూచించారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా, నిర్వహించేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు ప్రతీ ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద, 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్‌లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. వాట్సాప్ నందు సోషల్ మీడియాలో ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమాచారం అయిన డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు అల్లర్లకు పాల్పడకూడదని ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించ రాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలని, విజయోత్సవత్యారీలలో టపాకాయలు పేల్చరాదనీ తదితర విషయాలను తెలిపారు.

## ఒక్క ఓటు తేడాతో గెలిచిన బాగాపూర్ సర్పంచ్

**- అమెరికా ఓటు ఆమె గెలుపులో కీలకమైందా..?**

**నిర్మల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**



గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి

ఒక్క ఓటు ఎంత విలువైనదో ఎన్నో సందర్భాలలో చూసాం... అలాంటి సందర్భం నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం బాగాపూర్ లో చోటుచేసుకుంది. రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఒక్క ఓటుతో శ్రీ వేద అని అభ్యర్థి విజయం సాధించారు. కోడలు సర్పంచ్ బరిలో ఉన్నారని తెలుసుకొని సరిగ్గా ఓటు వేసే సమయానికి ఆమె మామ అమెరికా నుంచి ఇంటికి వచ్చాడు. ఆమె మామ అయిన ఇంద్రకరణ్‌రెడ్డి 2 నెలల కిందట అమెరికాలో ఉన్న కుమార్తె వద్దకు వెళ్లాడు. కోడలు ఎన్నికల్లో నిలబడిందని, ఎన్నికల్లో పోటీ తీవ్రత ఉందని తెలుసుకొని వెంటనే పోలింగ్‌కు 4 రోజుల ముందు ఇంటికి తిరిగి వచ్చాడు. ఆయన వేసిన ఓటు తన కోడలి గెలుపుకు కారణమయ్యింది. గ్రామంలో మొత్తం 426 ఓట్లకు 378 ఓట్లు పోలయ్యాయి. ముత్యాల శ్రీ వేదకు 189 ఓట్లు రాగా... ఆమె ప్రత్యర్థి హర్షస్వాతికి 188 ఓట్లు వచ్చాయి. అమెరికా నుంచి వచ్చి మామ వేసిన ఒక్క ఓటే ఆమె విజయాన్ని నిర్ణయించింది. అయితే అదే కుటుంబం నుండి 1972లో ఒకరు, 2013లో ఒకరు, తాజాగా శ్రీ వేద విజయం సాధించడంతో కుటుంబ సభ్యుల ఆనందం తారాస్థాయికి చేరింది.

## తాండూర్ మండల సర్పంచులు, ఉపసర్పంచులు వీరే

**తాండూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**

రెండో విడత సాధారణ పంచాయతీ ఎన్నికలలో తాండూర్ మండలంలోని 15 గ్రామ పంచాయతీలో గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు వీరే. సర్పంచులు :మారిశెట్టి స్రవంతి (అచ్చలాపూర్), సుందిళ్ల శంకరమ్మ (బోయపల్లి), ముదాం సునీత (చౌటపల్లి), మాసాడి తిరుపతి (ద్వారకాపూర్), గాట్ల నరసయ్య (గోపాల్ నగర్), సార్ల తిరుపతి (కిష్టంపేట), ఆకుల వెంకటేష్ (కొత్తపల్లి), కుశ్నపల్లి లక్ష్మీనారాయణ (మాదారం), చందనాల రవి (మాదారం త్రీ ఇంక్లైన్), మడావి ప్రభాత్ రావు (నర్సాపూర్), పోలవేణి తిరుపతి (నీలాయిపల్లి), పోతురాజుల రాంబాయి (రేచిని), ముడిమడుగుల సురేష్ (తాండూర్), మామిడాల లలిత (రాజీవ్ నగర్), మూదం వనజ (కాసిపేట) గెలుపొందారు. ఉపసర్పంచులు : గట్టు సంతోష్ కుమార్ (అచ్చలాపూర్), నల్లాల మహేష్ (బోయపల్లి), గంగాధరి లక్ష్మణ్ (చౌటపల్లి), పులిసెట్టి సత్తయ్య (ద్వారకాపూర్), గాజుల సునీత (గోపాల్ నగర్), అనుమండ్ల విక్రమ్ (కిష్టంపేట), కొల్లూరు సంగీత (కొత్తపల్లి), సూరం దామోదర్ రెడ్డి (మాదారం), చింతపూరి రాజేశ్వరి (మాదారం త్రీ ఇంక్లైన్), పరబాత్ రావు (నర్సాపూర్), రాపల్లి సతీష్ (నీలాయిపల్లి), కుడిపాక భీమయ్య (రేచిని), ఇందూరి సత్యనారాయణ (తాండూర్), కాపర్తి సుభాష్ (రాజీవ్ నగర్), బోయిని సుమలత (కాసిపేట) గెలుపొందారు.

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారి బదిలీ

**జైపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

సింగరేణి ఈ అండ్ ఎం ఆఫీసర్ల బదిలీలలో, ఎస్టిపిపిలో సిహెచ్‌పి డీజీఎంగా విధులు నిర్వహించి రామగుండం 3 ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం ఏజీఎంగా బదిలీ పై వెళ్తున్న సుధాకర్ రెడ్డిని సోమవారం ఎస్టీపీపీ జనరల్ మేనేజర్ నరసింహారావు పూల మొక్కను అందచేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం నరసింహారావు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మొదటగా సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గల పవర్ హౌస్‌లో సుమారు 10 సంవత్సరాలు పనిచేశారని, ఆ తర్వాత జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు బదిలీ పై వచ్చి, సుమారుగా 12 సంవత్సరాలు సిహెచ్‌పిలో పనిచేశారని తెలిపారు. మొదట్లో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు నిర్మాణ పనులు పర్యవేక్షించారని, సిహెచ్‌పి నిర్మాణంలో వారి సేవలు ఎంతో విలువైనవన్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ సిహెచ్‌పి విభాగ అధిపతిగా పనిచేశారని తెలిపారు పనిలో చాలా నిబద్ధతతో, అంకితభావంతో ఉంటారని తెలిపారు. కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు ఎటువంటి సమస్యలు లేకుండా పనిచేసేలా చూశారన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ పంతులా, వాటర్ సిస్ట డీజీఎం జనగామ శ్రీనివాస్, యాష్ డీజీఎం స్వామిరాజు, ఎన్విరాన్మెంట్ డీజీఎం వాసుదేవ మూర్తి, సూపరింటెండెంట్ ఆఫ్ మైన్స్ మల్లన్న, ఎస్ఓటు ఈడి కే. వెంకటయ్య, ఎస్ఓటు జీఎం శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్

## ఘనంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ 63వ ఆవిర్భావ దినోత్సవం

నస్పూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కేంద్రీయ విద్యాలయ సంఘటన్ 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మంచిర్యాలలోని కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నాణ్యమైన విద్యను అందించడంలో, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కేంద్రీయ విద్యాలయాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కేవిఎస్ స్థాపన లక్ష్యాలను, గత 63 ఏళ్లుగా విద్యా రంగంలో సంస్థ అందిస్తున్న విశేష సేవలను ఆయన వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృుతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, మరియు ప్రసంగాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కేవిఎస్ చరిత్ర, విజయాలు మరియు భవిష్యత్ లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహిస్తూ ఉపాధ్యాయులు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 18న నస్పూర్ డిస్పెన్సరీలో వెల్ బేబీ షో

నస్పూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 18వ తేదీన నస్పూర్ డిస్పెన్సరీలో వెల్ బేబీ షోనిర్వహించనున్నట్లు శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఈ పోటీలకు అర్హులని తెలిపారు. కేవలం 1 నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు మాత్రమే ఈ పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. పోటీలలో పాల్గొనే ఉద్యోగులు తప్పనిసరిగా తమ ఐడి కార్డు, పిల్లల జనన ధృవీకరణ పత్రం, రోగ నిరోధక టీకాల కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. అర్హులైన ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జన్మదినం సందర్భంగా పాఠశాలకు బహుమతి అందజేత

జన్నారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ప్రస్తుత కాలంలో బర్త్ డే, పెళ్లి రోజు వచ్చాయంటే ఎవరైనా సరే పెద్ద పెద్ద ఫంక్షన్స్ నిర్వహించి ఎన్నో రకాల వంటకాలు పెట్టి ఎంతో హంగామా చెసి తమ గొప్పతనాన్ని చాటుకోవాలని చూస్తారు. దీనివల్ల ఎంతో తినే వస్తువులు మిగిలి డబ్బులు వృధా అవుతుంటాయి. అందుకే ఈ దంపతులు తన మనవడి పుట్టిన రోజు సందర్భంగా ఎలాంటి గొప్పలకు పోకుండా డబ్బు వృధా చేయకుండా ఎల్లకాలం ఎవరికైనా ఉపయోగపడే పని చేయాలని తలచి ఒక పాఠశాలకు ఒక బ్యాండ్‌ను బహుమతిగా ఇచ్చారు. వివరాలు ఇలా, మండల కేంద్రానికి చెందిన కూర రవీందర్ అరుణ దంపతుల కుమార్తె శివ శ్రుతి, అల్లుడు శివ సుమన్‌ల కుమారుడు శివ శ్రేయాన్స్ జన్మదిన సందర్భంగా తాత రవీందర్, అరుణ దంపతులు సోమవారం అక్కపెల్లి గూడ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో మనువడి జన్మదిన వేడుకలు నిర్వహించి బ్యాండ్ కొనుగోలు నిమిత్తం 15 వేల రూపాయలను పాఠశాలకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల తరఫున ఆ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పుట్టినరోజు పేరిట ఫంక్షన్లు చేసి డబ్బులు వృధా చేయకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన వస్తువును బహుమతిగా ఇవ్వడం అభినందించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, తేజ సుదీప, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**


తపాలా శాఖ ఉప కార్యాలయాన్ని ప్రారంబభిస్తున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తపాలా శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్సు ఆర్. రామారావు, సబ్ పోస్ట్ మాస్టర్ వి. రవి, టి. ప్రణబ్‌లతో కలిసి తపాలా శాఖ ఉప కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సమీకుత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యాలయం ద్వారా పొదుపు ఖాతాలు, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్, పార్సిల్ సేవ, జీవిత భీమా, ఆర్‌డి, సుకన్య సమృద్ధి, టైం డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్, నిసాన్ వికాస్ పాత్ర, ఇతర అన్ని తపాలా సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


పెగడపల్లి గ్రామంలో ఓటు అభ్యర్థిస్తున్న ఇంచార్జ్ మహంకాళి శ్రీనివాస్

## పెగడపల్లి గ్రామ సర్పంచ్‌గా రామగిరి నరేష్‌ను గెలిపించాలి

**- మహంకాళి శ్రీనివాస్**

జైపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కార్మిక శాఖమంత్రి, చెన్నూర్ ఎంఎల్‌ఏ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎం.పి గడ్డం వంశీ కృష్ణలు బలపర్చిన పెగడపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆభర్ధి రామగిరి నరేష్‌ను గెలిపించాలని పెగడపల్లి గ్రామ ఇంచార్జి మహంకాళి శ్రీనివాస్ ఓటరులను కోరారు. సోమవారం పెగడపల్లి గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ రామగిరి నరేష్ ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి నరేష్ పంచాయతీ ఇంచార్జి మహంకాళి శ్రీనివాస్, పార్వతి విజయ, బాలకృష్ణలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలించండి

**- మంత్రి వివేక్ వెంకట స్వామి**

జైపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి ఓటరులను కోరారు సోమవారం చెన్నూరు నియోజకవర్గంలోని భీమారం, జైపూర్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు మెంబర్లను, సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపినిచ్చారు. అందులో భాగంగా జైపూర్ గ్రామంలో మాజీ ప్రభుత్వ విప్, నల్లాల ఓదెలు, జైపూర్ ఎలక్షన్ ఇంచార్జ గాండ్ల సమ్మయ్య, అంబాల శ్రీకాంత్‌తో కలిసి ప్రచారంలో పాల్గొని భాస్కర్ ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రచారంలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని డప్పు సప్పులతో డీజే సాంగ్‌లతో హోరాహోరీగా ప్రచారం చేశారు.



# వేమనపల్లి మండలంలో హస్తందే హవా

**9 కాంగ్రెస్, 4 బిఆర్ఎస్ గ్రామ పంచాయితీల్లో గెలుపు**

వేమనపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

వేమనపల్లి మండలంలో హస్తం హవా కొనసాగింది. మండలంలోని 13 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగగా 9 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో 13 గ్రామపంచాయతీలు, 118 వార్డుల కు కలిపి 15,081 మంది ఓటర్లకు గాను 13,422 ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోగా 89శాతం ఓట్లు పోలయ్యాయి. రాజారం గ్రామ పంచాయితీ ఎస్సి రిజర్వేషన్ రాగా, గ్రామంలో ఎస్సీ జనాభా లేకపోవడంతో 3 వార్డులకు ఎన్నిక జరిగింది. 5వ వార్డులో గెలుపొందిన వార్డు సభ్యురాలు ఎనగంటి మల్లిశ్వరి ఉప సర్పంచుగా ఎన్నికయ్యారు. అలాగే వేమనపల్లి గ్రామపంచాయతీలో ఉప్పలపు సాయి కృష్ణ (కాంగ్రెస్) సమీప అభ్యర్థిపై 775 ఓట్ల మెజారిటీ, నీల్వాయి గ్రామపంచాయతీలో చెన్నూరి సమ్మయ్య (కాంగ్రెస్) 703 ఓట్ల మెజారిటీ, గొర్లపల్లి గ్రామపంచాయతీలో కొట్రంగి శ్రీనివాస్ (కాంగ్రెస్) 437 ఓట్ల మెజారిటీ, జిల్లెడ గ్రామపంచాయతీలో ఆయిల్ల శ్రీనివాస్ రెడ్డి ( కాంగ్రెస్) 196 ఓట్ల మెజారిటీ, దస్నాపూర్ గ్రామపంచాయతీలో మడే శ్రీనివాస్(బిఆర్ఎస్) 189 ఓట్ల మెజారిటీ, బుయ్యారం గ్రామపంచాయతీలో కొండి మానస (కాంగ్రెస్) 184 ఓట్ల మెజారిటీ, క్యాతనపల్లి గ్రామపంచాయతీలో ఆవులమరి పున్నం (కాంగ్రెస్) 110ఓట్ల మెజారిటీ, ముల్కలపేట గ్రామపంచాయతీలో ఒడిల కళ్యాణి (బిఆర్ఎస్) 102 ఓట్ల మెజారిటీ, నాగారం గ్రామపంచాయతీలో ముల్కల్ల శ్రీలత(కాంగ్రెస్) 96 ఓట్ల మెజారిటీ, కల్లంపల్లి గ్రామపంచాయతీలో అలం లక్ష్మణ్ (కాంగ్రెస్) 88ఓట్ల మెజారిటీ, సుంపుటం గ్రామపంచా యతీలో దుర్గం భాగ్యలక్ష్మి (కాంగ్రెస్) 83ఓట్ల మెజారిటీ, చామనపల్లి గ్రామపంచాయతీలో దుర్గం విగ్నేష్ (బిఆర్ఎస్) 49 ఓట్ల మెజారిటీ, సూరారం గ్రామపంచాయతీలో సిడం శ్రీలత (బిఆర్ఎస్) 42 ఓట్ల మెజారిటీతో సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందారు.


ఉప్పలపు సాయికృష్ణ, వేమనపల్లి (కాంగ్రెస్)


చెన్నూరి సమ్మయ్య, నీల్వాయి (కాంగ్రెస్)


కొట్రంగి శ్రీనివాస్, గొర్లపల్లి (కాంగ్రెస్)


అయిల్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లెడ (కాంగ్రెస్)


మడే శ్రీనివాస్, దస్నాపూర్ (బిఆర్ఎస్)


కొండి మానస, బుయ్యారం (కాంగ్రెస్)


ఆవులమరి పున్నం, క్యాతనపల్లి(కాంగ్రెస్)


ఒడిల కళ్యాణి, ముల్కలపేట (బిఆర్ఎస్)


ముల్కల్ల శ్రీలత, నాగారం (కాంగ్రెస్)


అలం లక్ష్మణ్, కల్లంపల్లి (కాంగ్రెస్)


దుర్గం భాగ్యలక్ష్మి, సుంపుటం(కాంగ్రెస్)


దుర్గం విగ్నేష్, చామనపల్లి (బిఆర్ఎస్)


సిడెం శ్రీలత సూరారం (బిఆర్ఎస్)

# మూడో విడత ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మూడో విడత ఎన్నికల నిర్వహణపై ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్ మండలాల తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, స్టేజ్ 2 ఆర్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025లో భాగంగా 3వ విడతలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఎన్నికల సామాగ్రి అందించాలని, మొదటగా మారుమూల గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని తరలించాలని తెలిపారు. 3వ విడతలో 104 గ్రామపంచాయతీలు, 744 వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహణ



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం కౌంటింగ్ వేగవంతంగా జరిగేలా అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక చేపట్టాలని తెలిపారు. ఎన్నిక ప్రత్యేక సంబంధించిన నివేదికలను నిర్నిత నమూనాల టిపోల్ లో నమోదు చేయాలని తెలిపారు. మొదటి, రెండవ విడుదల ఎన్నికలను నిర్వహించిన విధంగా ప్రశాంత వాతావరణంలో 3వ విడత ఎన్నికలు జరిగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టేకుమట్ల గ్రామ అభివృద్ధి నా అజెండా బాస్కర్ల శ్రీకాంత్

**జైపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

టేకుమట్ల గ్రామ అభివృద్దే అజెండాగా సర్పంచ్ బరిలో ఉన్నట్లు బి.ఆర్.ఎస్ బలపర్చిన అభ్యర్థి బాస్కర్ల శ్రీకాంత్ అన్నారు. మూడో విడత ఎన్నికల నేపథ్యంలో ప్రచారం చివరి రోజైన సోమవారం గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, గడప గడపకు తిరిగి ఓట్లను అభరదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ తన సొంత నిధులతో చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యేందుకు లైబ్రరీని ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు అవసరం అయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచుతానని అన్నారు. పోలీస్ ఉద్యోగాలకు సిద్దపడే వారికి గ్రౌండ్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామం పుట్టే ప్రతి ఆడ పిల్ల కు 5016 లు కానుక అందజేస్తానని, గ్రామం లోని మహిళలకు విద్యార్హత లను బట్టి స్వయం ఉపాధి కల్పిస్థానని అన్నారు.ప్రతి నిత్యం ప్రజా సేవకు సిద్ధంగా ఉంటానని, ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

## చివరి రోజు ఊపందుకున్న ప్రచారం

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**




మండలంలో మూడవ విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు కావడం తో ఉదయం నుండే ప్రచారంలో నిమగ్నమయ్యారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పర్చ సాయన్నకు మద్దతుగా భోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఎక్కడ లేని విధంగా తెలంగాణకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్‌ది అని ఆయన తెలిపారు. రాబోవు కాలం బిఆర్ఎస్ పార్టీదే అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పర్చ సాయన్న చదువుకున్న వ్యక్తి, ఎవరికి ఒక్క మాట కూడా అనని వ్యక్తి, సౌమ్యుడు, అందరికీ అందుబాటులో ఉంటూ, కష్ట సుఖాలలో అందరితో పాటు నేనున్నానని ముందుండే వ్యక్తి అని ఆయన అన్నారు. గ్రామస్తులు సాయన్నకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గెలిచిన అభ్యర్థులను సన్మానించిన ఎమ్మెల్యే

**సారంగాపూర్, డిసెంబర్ 15,ప్రభాతవార్త:**

మండలంలోని 32 గ్రామపంచాయతీలకు రెండవ విడుతఎన్నికలు జరగగా అందులో 5గ్రామాలలో ఏకగ్రీవముయ్యాయి. మిగతా గ్రామాలలో ఎన్నికలు నిర్వహించగా అందులో ఎక్కువ మొత్తంలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలిచారు. సోమవారం సర్పంచుగా, వార్డ్ సభ్యులుగా గెలిచిన అభ్యర్థులను నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. గెలిచిన అభ్యర్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలిచిన అభ్యర్థులందరూ తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్ని రకాలుగా సహాయ సహకారాలు తను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే


జైపూర్ మండల కేంద్రంలో ర్యాలీలో పాల్గొన్న నల్లాల ఓదెలు

## కూన భాస్కర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

### - నల్లాల ఓదెలు

**జైపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

జైపూర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కూన భాస్కర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ప్రభుత్వ విప్,చెన్నూర్ ఎంఎల్ఏ నల్లాల ఓదెలు కోరారు. సోమవారం కూన భాస్కర్‌కు మద్దతుగా జైపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కర్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి గాండ్ల సమ్మయ్య, జైపూర్ కాంగ్రెస్ నాయకుడు అంబాల సంపత్ రెడ్డి, నాయకులు జంగం కళ, కొలిపాక దీప సంగ రవీందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

**బోథ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

మండలంలోని కనుగుట్ట, నిగిని, రాజన్నపేట, గ్రామాలకు తరలిస్తున్న 27 వేల విలువగల మద్యాన్ని సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీ సాయి తెలిపారు. వివరాల్లోకి వెళ్ళగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఓటును నోటుతో మద్యంతో కొనరాదని ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓట్లు వేయాలని ఓట్ల కోసం మద్యం, డబ్బులు వెదజల్లి ప్రజలను మోసగించడం నేరమని తెలిపారు. ఎన్నికల్లో భాగంగా సోమవారం మద్యం పట్టివేత బృందాలుగా ఏర్పడ్డ పోలీసులకు స్థానిక వైన్స్ ముందర అనుమానాస్పదంగా వెతికగా బయటపడిన మద్యాన్ని పట్టుకొని స్టేషన్‌కు తరలించి రెవెన్యూ డిపార్ట్మెంట్ పోలీసు వారి ఆధ్వర్యంలో పంచనామా చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమ మద్యాన్ని తరలిస్తున్నట్లు అనుమానం వచ్చిన బోథ్ పోలీసు శాఖకు సమాచారం అంది ఇవ్వాలని తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై శ్రీ సాయి

## మండల సర్పంచులుగా

# గెలుపొందింది వీరే

**సారంగాపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

మండలంలో రెండో విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలలో 32 గ్రామాలలో ఐదు గ్రామాలు ఏకగ్రీవం అవ్వగా వంజర్‌లో అత్యధికంగా ఓటర్ల ఓటు వినియోగించుకున్న శాతం 89.44, అతి తక్కువ శాతం సారంగాపూర్‌లో 76.75. సారంగాపూర్ సర్పంచ్‌గా కోనేరు భూమన్న, కౌట్ల (బి) బల్గూరి అజయ్, జామ్ స్వర్ణ కొత్తింటి మల్లేష్, కలిపే రవళి, దని బండి పోతన్న, వంజర్ చీరాల లచ్చువ్వ, అడెల్లి దండు సాయన్న, మహవిర్‌తండా పాడే పంచిబాయ్, మలక్‌చించోలి దాసరి విజయ, వైకుంఠాపూర్ జంగం ఆనంద్, తాండ్ర కొప్పుల వెన్నెల, హనుమంతండ పవర్ పుష్పలత, బోరిగం బొబ్బిలి గోదావరి, గోపాల్పేట్ మంతెన గంగారెడ్డి, బీరవెల్లి బ్యాగరి గంగవ్వ, ఆలూరు ఈర్ల చిన్నయ్య, కంకెట సాయెబ్ రావు, ఇప్పచెల్మ గేడెం గణేష్, కుప్టితండా పవర్ అరుణ, యాకర్ పెల్లి వడ్లకొండ దివ్య, బోరిగాం బొబ్బిలి గోదావరి, ప్యారామూర్ మాకునూర్ వరలక్ష్మి, సోనాపూర్‌తండా రామ్‌దాస్, పొట్యా జాదవ్ కైలాస్, జెవిలి సురేందర్, లింగాపూర్ తండా రాథోడ్ ప్రతాప్, పెండల దారి షేకు బాయ్, రవీంద్రనగర్ జాదవ్ దిలీప్ కుమార్, నాగపూర్ జాదవ్ లలితాబాయ్, చించోలీ(బి) దాసరి విజయ సర్పంచులుగా గెలుపొందారు.

## పులిమడుగు గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చి దిద్దుతా

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఓటు వేసి ఆధరిస్తే పులిమడుగు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి భూక్య బుజ్జి అన్నారు. సోమవారం చివరి రోజున గ్రామం లోని గడపగడపకు తిరిగి ఓట్లను అభ్యర్థించారు. తన భర్త తండ్రి భూక్యా సక్రియా 40 ఏండ్ల క్రితం గ్రామ సర్పంచ్‌గా ఉత్తమ సేవలందించి, గ్రామానికి విద్యుత్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భర్త సోదరుడు భూక్యా రాజు, తోటి కోడలు భూక్యా దేవిలు సైతం సర్పంచ్ పదవిని అలంకరించి గ్రామం లో మౌళిక వసతుల కల్పన, నిరు పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందజేశారని అన్నారు. తమ కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకొని, తన భర్త మోహన్, ఇతర కుటుంబ సభ్యుల సహకారం తోఅత్యుత్తమ ప్రజా సేవ చేయడానికి సర్పంచ్ బరి లో నిలిచానని అన్నారు. కత్తెరా గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటరు మహాశాయులను కోరారు.


కుటుంబ సభ్యులు, మద్దతుదారులతో కలిసి మహిళల వద్ద ఓట్లను అభ్యర్థి స్తున్న భూక్యా బుజ్జి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

## ముధోల్ నియోజకవర్గంలో డిసిసి అధ్యక్షుడి ప్రచారం

**సారంగాపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

నిర్మల్ జిల్లాలో ముధోల్ నియోజకవర్గంలో మూడవ వడత స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థుల తరపున నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు బొజ్జు పటేల్ ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను బలపరిచి మీ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మీకు ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకాలు అందుతాయని తెలిపారు. ఈయన వెంట పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, సర్పంచ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముచ్చటగా మూడోసారి గెలుపొందిన కామన్‌పల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్

### - సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**జన్నారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఈ నెల 11న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ఒకే కుటుంబం నుండి ముచ్చటగా మూడోసారి కామన్‌పల్లి నుండి 102 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పేరం శ్రీనివాస్‌ని సోమవారం జన్నారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. గత పదిహేను సంవత్సరాల నుండి అదే కుటుంబం నుండి సర్పంచ్ కావడం విశేషం. మొదటి ఐదు సంవత్సరాలు వారి తల్లి పేరం శంకరవ్వ,రెండోసారి వారి భార్య పేరం మానస, మూడో సారి తాజా విజయం పేరం శ్రీనివాస్ సర్పంచ్‌గా నిలిచారు. ఈ సందర్భంగా వారికి మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఫజల్ ఖాన్, మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, పొనకల్ పట్టణ అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, యువ నాయకులు సాయి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బస్తాల పంపిణీ ప్రారంభం

**సిరికొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

సిరికొండ మండలంలోని సిరి సంపదల సమైక్య ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని నూతన సర్పంచ్ బొడ్డు దత్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంటకు అవసరమైన యూరియాను రైతులు సకాలంలో తీసుకువెళ్లి తమ పంటలకు వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ సర్పంచ్ జాదవ్ దినేష్, సమాఖ్య చైర్మన్ గొర్బండ్ ప్రకాష్, పాక్స్ డైరెక్టర్ రాజన్న, సిరికొండ ఉపసర్పంచ్ తోకల రాజు, వార్డ్ మెంబర్లు, షేక్ ఇమామ్, సందీప్, ఆన్సర్బి ముక్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇమామ్, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, కంచం లక్ష్మన్, షేక్ అలాం, రషీద్, సదానందం, జింక మల్లేష్, అలీ, అజగార్, మాజీ సర్పంచ్ బిక్కు, దయాకర్, బొడ్డు లాస్మన్న, ఏడ్డన్న, జింక లక్ష్మన్, ఎర్గట్ల లాస్మన్న, శంకర్, సమాఖ్య అకౌంటెంట్ ఒరగంటి వెంకటేష్, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎన్నికల సామాగ్రిని సమర్థవంతంగా పంపిణీ చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు ఎన్నికల సామాగ్రి కేటాయించిన ప్రకారంగా సమర్థవంతంగా పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన అధికారులు, సిబ్బంది నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలన్నారు. 3వ విడతలో భాగంగా ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్ మండలాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలీస్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

# సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

- సీఐటీయు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ
- పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరం
- లేబర్ కోడ్స్ రద్దు, కార్మికులు హక్కుల రక్షణకై సీఐటీయూ పోరాటం
- సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

**మంచిర్యాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద సోమవారం సీఐటియు 18వ అచల భారత మహాసభలు జయప్రదం చేయాలంటూ దాసరి రాజేశ్వరి సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కరమే ధ్యేయంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీఐటీయూ. కేంద్రంలో నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను రద్దు చేస్తూ, కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విదంగా లేబర్ కోడ్స్ తెచ్చిందని,ఈ చట్టాలు అమలు జరిపి కార్మికులను బానిసలుగా మార్చడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూనుకుంటుందని,దేశంలో ప్రభుత్వానికి అధిక ఆదాయం తీసుకొచ్చే అసంఘటిత కార్మికులు, స్కీం వర్కర్ల మరియు పరిశ్రమలల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారె ప్రమాదం ఉంది.ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటూ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుందని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా, కార్మికులు హక్కుల రక్షణ కై ఆందోళన పోరాటాలను, భవిష్యత్తు కార్యచరణను ఈ మహాసభలలో చర్చించుకోవడం జరుగుతుందని,కావున డిసెంబర్ 31న విశాఖపట్నంలో జరిగే ర్యాలీ ప్రదర్శన, బహిరంగ సభలో అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.మౌలాలి, జి. ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు చిప్పకుర్తి కుమార్, మహేందర్, సుధాకర్, దర్శనాల గిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు



# రక్షణతో కూడిన ఉత్పత్తితోనే సంస్థ మనుగడ

### - శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్

### - ఆర్.కె. న్యూ టెక్ గనిలో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**నస్పూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్మికుడు పని చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె న్యూ టెక్ గనిలో రక్షణ వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, రక్షణ వారోత్సవాల ఇన్‌స్పెక్షన్ కమిటీ కన్వీనర్ వి. శ్రీనాథ్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఆర్.కె. న్యూ టెక్ గనికి ప్రత్యేక గుర్తింపు ఉందని, రక్షణ విషయంలో కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నిర్వహించే 5 స్టార్ రేటింగ్ అవార్డులలో గని ఎంపిక కావడం, రక్షణ పరంగా ఎన్నో అవార్డులు సాధించడం గర్వకారణమన్నారు. కార్పొరేట్ ఏ.జి.ఎం (సిఎంసి) వి. శ్రీనాథ్ మాట్లాడుతూ, ఉద్యోగులు విధులకు హాజరయ్యే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్ణీత సమయాని కంటే 10 నిమిషాలు ముందుగానే ఇంటి నుండి బయలుదేరాలని సూచించారు. ప్రమాద రహిత పని ప్రదేశం కోసం ప్రతి ఒక్కరూ ఏ.బి.సి.డి నియమాన్ని పాటించాలన్నారు. ఇందులో ఏ అంటే ఆటిట్యూడ్ (వైఖరి), బి అంటే బిహేవియర్ (ప్రవర్తన), సి అంటే కల్చర్ (సంస్కృతి), డి అంటే డిసిప్లీన్ (క్రమశిక్షణ) అని వివరించారు. ఈ నాలుగు అంశాలను పాటిస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ ఎం. కొమురయ్య, గని ఏజెంట్ కుర్మ రాజేందర్, గని మేనేజర్ కె. శ్రీనివాస్, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, గ్రూప్ ఇంజనీర్ ఏ. మోహన్, గని రక్షణాధికారి కొట్టే రమేష్, గని సంక్షేమాధికారి, పాల్ సృజన్, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు, రక్షణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారం...

**కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల పోరుకు సోమవారం ఐదు గంటల నుంచి ప్రచార ఘట్టం ముగిసింది. సార్వత్రిక ఎన్నికలను తలపించేలా కొనసాగిన ప్రచార పర్వం గ్రామాల్లో హోరెత్తించింది. తమ పార్టీ మద్దతుదారులను గెలిపించుకునేందుకు గ్రామ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయడం ద్వారా చెమటోడ్చారు. గ్రామాలపై పట్టు సాధించాలన్న లక్ష్యంతో అధికార విపక్షాలన్నీ తామై అభ్యర్థులను నడిపించే ప్రయత్నం చేశాయి. పంచాయతీ ఎన్నికలు గతం కంటే అత్యంత వ్యయ భరితంగా మారాయని అభ్యర్థుల్లో అనేకమంది ఆవేదన వ్యక్తం చేసే రీతిలో ఎన్నికల పోరు కొనసాగింది. గ్రామాభివృద్ధికి తాము చేయనున్న కృషి గురించి ఎన్నికల ప్రణాళిక రూపంలో మైకుల ద్వారా ప్రచారాన్ని హోరెత్తించారు. తమకు మద్దతు ఇస్తున్న పార్టీ నేత అండదండలు ఉన్నాయన్న అర్థాన్ని సూచించేలా ఎన్నికల ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, గ్రామాల అభివృద్ధితో పాటు గ్రామానికి కల్పించనున్న మౌలిక వసతులపై ఇంటింటా ప్రచారం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సోమవారం సాయంత్రం 5 గంటలతో ప్రచార పర్వం ముగిసింది. పోలింగ్‌కు ఒక్క రోజు మాత్రమే సమయం ఉండడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కొందరు అభ్యర్థులు తమదైన రీతిలో ప్రలోభాల పర్వానికి తెరతీశారు. ఓటర్లను ఆకట్టుకునే విధంగా కొందరు అభ్యర్థులు గ్రామాల్లో తమ విశ్వప్రయత్నాలు చేశారు. ఎన్నికల ప్రచార ప్రక్రియలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్, వార్డు అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల, జిల్లా, నేతలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు.



## మందమర్రి సింగరేణి బిడ్డ మోతే కనకయ్య నిస్వార్థ సేవకు దక్కిన గౌరవం

**బెల్లంపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మందమర్రి సింగరేణి బిడ్డ మోతే కనకయ్యకు ఖాలా వనపర్తిలో అతని నిస్వార్థ సేవకు దక్కిన గౌరవంచిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు. అందరినీ పలకరించే కలుపుగోలుతనం. అందరికంటే వినూత్నంగా, చమత్కారంగా మాట్లాడే గుణం. అన్నింటినీ మించి సేవలో, ఆపదలో స్పందించే గుణం ఉన్న మా చిన్న నాటి మిత్రుడి నిస్వార్థ సేవకు దక్కిన గౌరవం ఈనాటి సర్పంచ్ పదవీ. ఈ విజయం ఆ గ్రామ ప్రజలందరిదీ, ఈ గెలుపుతో ఆయనొక్కడికే పదవి దక్కినట్లు కాదు, ఆ గ్రామ ప్రజలందరికీ దక్కినట్లే, ఇలాంటి నాయకుడిని ఎన్నుకున్న ఆ గ్రామ ప్రజల చైతన్యానికి జోహార్లు. మనకు ఎలాంటి నాయకుడు కావాలో మనకు తెలియకపోతే అది ఖచ్చితంగా మన లోపమే, ఈ తప్పిదం ఆ గ్రామ ప్రజలు చేయలేదు అనేది మా అభిప్రాయం. ఫలితం ఆశించకుండా పనిచేసుకుంటే వెళ్తే మనకు దక్కాల్సింది ఎన్నటికైనా దక్కుతుంది అనేది మా (శ్రీను) మోతె కనకయ్య నమ్మిన సిద్ధాంతం. మిత్రమా ఇలాగే నీ ప్రజాప్రస్థానాన్ని కొనసాగిస్తూ రాబోయేతరాల నేతలకు ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూమందమర్రి మిత్రబృందం వారిని కొనియాడారు.



## మహిళల భాగస్వామ్యంతోనే వేడుకలకు నిండుదనం

### సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమారాణి - వైభవంగా దీపాలంకరణ పోటీలు

**నస్పూర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

మహిళల భాగస్వామ్యంతోనే వేడుకలకు నిండుదనం చేకూరుతుందని శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమారాణి అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయిలో మహిళలకు దీపాలంకరణ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు పాల్గొనే ఏ కార్యక్రమమైనా తప్పక విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ పరిసర ప్రాంతాల నుండి మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఈ పోటీల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. నిత్యం ఇంటి పనుల్లో బిజీగా ఉండే మహిళలు, సమయం కేటాయించి ఇలాంటి పోటీల్లో తమ ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని కొనియాడారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 23న సాయంత్రం శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంలో జరిగే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలలో బహుమతులు అందజేస్తామని ఉమారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమురయ్య, అకౌంట్స్ అధికారి పద్మ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు ఎస్. సురేందర్, మురళి, ఏఐటీయూసీ నాయకులు కొట్టే కిషన్ రావు, సుజాత, శ్రీలత, సేవా సెక్రటరీ జ్యోతి, సేవా సభ్యురాళ్లు శారద, సునీత, రజిత, శిక్షకురాళ్లు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



సోలార్ సేఫ్టీ కమిటీతో అధికారులు, కార్మికులు

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో సోలార్ ప్లాంట్‌ల తనిఖీ

**జైపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

సింగరేణి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలలో భాగంగా సోమవారం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని గ్రౌండ్ సోలార్ ప్లాంట్, ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను సోమవారం కార్పోరేట్ సోలార్ సేఫ్టీ కమిటీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి జనరల్ మేనేజర్ ఎం నరసింహారావు, సోలార్ ఏ.జి.ఎం శ్రీనివాస్ సోలార్ సేఫ్టీ కమిటీ బృందాన్ని ఆహ్వానించారు. సోలార్ సేఫ్టీ కమిటీ ప్రతి ఏటా సింగరేణిలో ఉన్న అన్ని సోలార్ ప్లాంట్లను తనిఖీ చేసి వాటిలో రక్షణ సూత్రాలు పాటిస్తూ, ప్రమాదాలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్ ను పరిశీలించి ఉత్తమ ప్లాంట్ గా నిర్ణయించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సోలార్ సేఫ్టీ కమిటీ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో గల 10 మెగావాట్ల గ్రాండ్ సోలార్ ప్లాంట్ ను అలాగే 5 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ను తనిఖీ చేసి, వాటి పనితీరు, నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి, రక్షణ పరంగా తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం రికార్డులను తనిచ చేశారు. ఈ సోలార్ సేఫ్టీ కమిటీ సభ్యులు కన్వీనర్ 1. (వర్క్ షాప్స్ అండ్ ఎనర్జీ మేనేజ్మెంట్) జనరల్ మేనేజర్ కే శ్రీనివాసులు, కమిటీ సభ్యులు 2.ఎస్ఈ (ఈ అండ్ ఎం), శ్రీనివాస్ రెడ్డి 3. ఈ అండ్ ఎం డి వై ఎస్ఈ నాగేశ్వర్ రావ 4. (ఎలక్ట్రికల్) డబ్ల్యూ.ఎం.ఐ మహేందర్ పాల్గొన్నారు. అనంతరం సోలార్ ప్లాంట్ లో రక్షణ పరంగా ఉత్తమ స్థాయిలో విధులు నిర్వహించిన కార్మికులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ ,సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ పంతులా, (సేఫ్టీ) ఎస్.ఈ పులి సురేష్ ,సోలార్ డి వై ఎస్ఈ సందీప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జన్మదిన వేడుకలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

## ఘనంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి జన్మదిన వేడుకలు

**మంచిర్యాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జన్మదినం సందర్భంగా సోమవారం బీజేపీ శ్రేణులు మంచిర్యాల పట్టణంలోని హోటల్ సుచిత్ర ఇన్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 46 మంది బీజేపీ కార్యకర్తలు రక్త దానం చేశారు. అనంతరం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు రఘునాథ్ కల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రఘునాథ్, వారి సతీమణి స్రవంతితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కొయ్యల ఎమాజీ, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, రమేష్ జైన్, బియ్యాల సతీష్ రావు, అశ్విన్, రమణ రావు, గుండా ప్రభాకర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు



## పారదర్శకంగా పదోన్నతుల ఎంపిక ప్రక్రియ

**నస్పూర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

సింగరేణి సంస్థలో అంతర్గత ఉద్యోగ ఖాళీల భర్తీ ప్రక్రియలో భాగంగా సోమవారం శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో పలు పోస్టులకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వ హించారు. టెండల్, టెండల్ సూపర్‌వైజర్, రోప్ స్ప్లైసర్ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల కోసం అంతర్గత అభ్యర్థులకు ఈ పరీక్షలు జరిగాయి. అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రాక్టికల్ పరీక్షల కమిటీ ఆధ్వర్యంలో విడివిడిగా నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని స్పష్టం చేశారు. ప్రాక్టికల్ పరీక్షల్లో అభ్యర్థులు కనబరిచిన ప్రతిభ ఆధారంగానే వారికి ఆయా ప్రమోషన్లు కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం ఎన్. సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ టి. రమణ రావు, డీజీఎం (ఐఈడి) రాజన్న, డీజీఎం (వర్క్‌షాప్) రవీందర్, ఇన్‌చార్జ్ డీజీఎం పర్సనల్ ఎం. రాజేష్, ఏరియా వర్క్‌షాప్ డిప్యూటీ ఎస్.ఈ అజ్మీరా బీమా, సీనియర్ పిఓ బి. మురళి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్, వార్డు సభ్యులు



**లక్షెట్టిపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మండలం పోతపల్లి గ్రామ సర్పంచ్ నైనాల లక్ష్మీ శంకర్ స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం రోజున మండలంలోని పోతపల్లి గ్రామ సర్పంచ్ నైనాల లక్ష్మి శంకర్, ఐదుగురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో కొక్కిరాల సత్యపాల్ ఆధ్వర్యంలో 30 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లక్షటపేట మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ నవాబ్ ఖాన్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.